# HOMEO MEDICINE DISTRIBUTION FOR PREVENTING SUNSTROKE

KBN COLLEGE NSS UNITS & RED RIBBON CLUB organised Distribution of Homeopathy Medicine for preventing Sunstroke on 15.03.2025, 19.3.2025, 20.3.2025,25.3.2025 at schools in Vijayawada. KBN College Homeo Doctor Dr.Ch.Kishore Kumar in his speech at schools explained the causes of sunstroke and also suggested several precautions. Sri M.Santhi Babu, NSS Programme Officer supervise the activity along with NSS Volunteers. Sri D.Pavan Kumar, Smt.P.Gowthami Devi, Ms.Sita Ratnam, Sri N.Samba Siva Rao, NSS Programme Officers & members also coordinate the activity.

ఈనాడు
epaper.eenadu.net

## విద్యార్థులకు హోమియో మందులు పంపిణీ



మాట్లాడుతున్న కిశోర్‌కుమార్

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** ఎండలు మండుతున్న వేళ వడదెబ్బ ప్రమాదం నుంచి కాపాడుకునేందుకు మజ్జిగ, కొబ్బరి నీరు, బాదంపాలు తదితర ద్రవ పదార్థాలు తీసుకోవాలని హోమియో వైద్యుడు సిహెచ్. కిశోర్‌కుమార్ అన్నారు. సామాజిక సేవలో భాగంగా కొత్తపేట కేబీఎన్ కళాశాల ఆధ్వర్యంలో వడదెబ్బ తగలకుండా ముందస్తు చర్యల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు హోమియో మందులు పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వడదెబ్బ తగిలినప్పుడు శరీరాన్ని చల్లబరచడం, ఐస్ ప్యాక్ చేయాలని సూచించారు. నీరు ఎక్కువగా తాగాలని చెప్పారు. అనంతరం కొత్త రాజరాజేశ్వరీ పేటలోని కేర్-షేర్ పాఠశాల, రాజీవ్‌నగర్‌లోని రాజీవ్‌గాంధీ నగరపాలక సంస్థ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హోమియో మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు.

Date : 16/03/2025 EditionName : ANDHRA PRADESH ( AMARAVATI NTR ) PageNo : 06

వార్తాప్రభ
VARTHA PRABHA 16-3-25-min-5
16 Mar 2025

## వడదెబ్బ నివారణకు హెూమియో మందు పంపిణీ





విజయవాడ పశ్చిమ, మార్చి 15:(వార్తా ప్రభ ప్రతినిధి) మజ్జిగ, బాదంపాలు, కొబ్బరినీరు వంటి చలువ చేసే పదార్థాలు తీసుకోవటం, ఎండబారిన పడకుండా జాగ్రత్త తీసుకోవడం ద్వారా వడదెబ్బ ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చని ప్రముఖ హెూమియో వైద్యులు డాక్టర్ చెన్న కిశోర్ కుమార్ సూచించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కెబిఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం వివిధ పాఠశాలల్లో వడదెబ్బ నివారణకు హెూమియో మందు పంపిణీ కార్యక్రమం జరిగింది. న్యూ రాజరాజేశ్వరీ పేటలోని కేర్ అండ్ షేర్ పాఠశాల, రాజీవ్ నగర్లోని రాజీవ్ గాంధీ మునిసిపల్ హై స్కూల్ విద్యార్థులకు హెూమియో మందులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిశోర్ కుమార్ మాట్లాడుతూ వడదెబ్బ తగిలినప్పుడు బాగా గాలి తగిలేలా రోగిని ఉంచి, శరీరాన్ని చల్లబరచాలని, ఐస్ ప్యాక్ వెయ్యాలని సూచించారు. ప్రతిరోజు ఐదు లీటర్ల వరకు నీరు తాగడం వలన వడదెబ్బను నివారించవచ్చన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్.సాంబశివరావు, ఎం.శాంతిబాబు, ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వడదెబ్బ నివారణకు హెూమియో మందు పంపిణీ

**విజయవాడ పశ్చిమ, సెల్‌బిటి న్యూస్:-** మజ్జిగ, బాదంపాలు, కొబ్బరినీరు వంటి చలువ చేసే పదార్థాలు తీసుకోవటం, ఎండబారిన పడకుండా జాగ్రత్త తీసుకోవడం ద్వారా వడదెబ్బ ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చని ప్రముఖ హెూమియో వైద్యులు చెన్న కిశోర్‌కుమార్ సూచించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా కెబిఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం, రెడ్ రిబ్బన్ క్లబ్ సంయుక్త అధ్వర్యంలో శనివారం వివిధ పాఠశాలల్లో వడదెబ్బ నివారణకు హెూమియో మందు పంపిణీ కార్యక్రమం జరిగింది. న్యూ రాజరాజేశ్వరీ పేటలోని కేర్ అండ్ షేర్ పాఠశాల, రాజీవ్ నగర్‌లోని రాజీవ్‌గాంధీ మునిసిపల్ హై స్కూల్ విద్యార్థులకు హెూమియో మందులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కిశోర్ కుమార్ మాట్లాడుతూ, వడదెబ్బ తగిలినప్పుడు బాగా గాలి తగిలేలా రోగిని ఉంచి, శరీరాన్ని చల్లబరచాలని, ఐస్ ప్యాక్ వెయ్యాలని సూచించారు. ప్రతిరోజు ఐదు లీటర్ల వరకు నీరు తాగడం వలన వడదెబ్బను నివారించవచ్చన్నారు. ప్రోగ్రాం ఆఫీసర్స్ ఎన్.సాంబశివరావు, ఎం.శాంతిబాబు, వాలంటీర్లు పాల్గొన్నారు.



ఆంధ్రప్రభ

## జాగ్రత్తలతో వడదెబ్బ నివారణ



**భవానిపురం,మార్చి 27: (ఆంధ్రప్రభ):** తేలికపాటి ఆహారం తీసుకోవడం, నీరు ఎక్కువగా తాగడం వంటి చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వడదెబ్బ బారిన పడకుండా ఉండవచ్చని హోమియో వైద్యులు సిహెచ్.కిశోర్ కుమార్ అన్నారు. కెబిఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యాన గురువారం విజయవాడ నగర పరిధిలోని చిట్టినగర్, రాజరాజేశ్వరీపేట, భవానీపురం, కొత్తపేట ప్రాంతాల్లోని పాఠశాలల్లో వడదెబ్బ నివారణ పట్ల అవగాహన, ఉచిత హోమియో మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర్ కుమార్ మాట్లాడుతూ వదులుగా ఉండే దుస్తులు వేసుకోవాలని, కొబ్బరినీరు, బార్లీ, మజ్జిగ వంటి చలవ చేసే ద్రవాలు తీసుకోవాలని సూచించారు. ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ ఎం.శాంతిబాబు వడదెబ్బ తగిలినప్పుడు తక్షణమే చేపట్టాల్సిన చర్యలు వివరించారు. మొత్తం 100 మంది విద్యార్థులకు హోమియోమందు ఉచితంగా పంపిణీ చేసినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులకు హోమియో మందు పంపిణీ చేసారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, డి.పవన్ కుమార్, జి.సీతారత్నం, పి.గౌతమి, ఎన్.సాంబశివరావు, స్టూడెంట్ వాలంటీర్లు పాల్గొన్నారు.

28/03/2025 | Vijayawada | Page : 18
Source : https://epaper.prabhanews.com

## Homeopathic Medicine Distribution for Heatstroke Prevention



DECCAN FREEDOM NEWS
Vijayawada West

Dr. Chenna Kishore Kumar, a renowned homeopathic physician, advised that consuming cooling foods such as buttermilk, almond milk, and coconut water, along with avoiding excessive sun exposure, can help prevent heatstroke.

As part of a social service initiative, the NSS unit and Red Ribbon Club of KBN College organized a homeopathic medicine distribution drive on Saturday across various schools. The event was conducted at Care & Share School in New Rajarajeswari Peta and Rajiv Gandhi Municipal High School in Rajiv Nagar, where students were given homeopathic remedies for heatstroke prevention.

Speaking on the occasion, Dr. Kishore Kumar emphasized that in case of heatstroke, patients should be placed in a well-ventilated area and cooled using ice packs. He also recommended that drinking up to five liters of water daily can significantly reduce the risk of heatstroke.

NSS program officers N. Sambasiva Rao, M. Shantibabu, and NSS volunteers participated in the event.

**PHOTOS**













PHOTOS













| S.NO. | NAME OF THE SCHOOL | DATE OF DISTRIBUTION |
|---|---|---|
| 1 | RAJIVGANDHI MUNICIPAL HIGH SCHOOL, RAJEEVNAGAR, VIJAYAWADA | 15.03.2025 |
| 2 | CARE & SHARE HIGH SCHOOL, NEW RR PETA, VJA | 15.03.2025 |
| 3 | BHARATHI VIDYANIKETHAN,KOTHAPETA, VJA-1 | 19.03.2025 |
| 4 | SRI GOWTHAM HIGH SCHOOL, CHITTINAGAR,VJA | 19.03.2025 |
| 5 | RAJA HIGH SCHOOL , VIJAYAWADA -1 | 20.03.2025 |
| 6 | SIR ARTHUR COTTON HIGH SCHOOL, BHAVANIPURAM | 20.03.2025 |
| 7 | TTIAA SCHOOL, BHAVANIPURAM, VIJAYAWADA | 25.03.2025 |








COLLEGE


COLLEGE



## DISTRIBUTED POMPLET

ISO 9001-2015 CERTIFIED
NAAC 'A++' GRADE CYCLE 4

# KAKARAPARTI BHAVANARAYANA COLLEGE

(Sponsored by S.K.P.V.V. Hindu High School's Committee), Kothapeta, Vijayawada - 520 001.
(AUTONOMOUS)

SKPVV INSTITUTIONS

K.B.N.N.S.S 50 Years

NATIONAL HEALTH MISSION

# వడదెబ్బ

వేసవికాలంలో అధిక ఉష్ణోగ్రత, వేడిగాలుల కారణంగా వడదెబ్బ (సన్ స్ట్రోక్), డీ హైడ్రేషన్ వంటి వ్యాధులకు సరైన సమయంలో చికిత్స తీసుకోకపోతే ప్రాణాంతకం కావచ్చు.

## చేయకూడనివి

- మండు వేసవిలో, తీవ్ర ఉష్ణోగ్రత సమయంలో ఎక్కువగా తిరగరాదు.
- మద్యం సేవించరాదు.
- రోడ్ల మీద చల్లని రంగు పానీయాలు త్రాగరాదు.
- రోడ్ల మీద అమ్మే కలుషిత ఆహారం తినరాదు.
- మాంసాహారం తగ్గించి, తాజా కూరగాయల్ని ఎక్కువగా ఆహారంలో తీసుకోవాలి.
- ఇంటిలో, చుట్టుప్రక్కల శుభ్రత పాటించి దోమలు లేకుండా చూసుకోవాలి.

## చేయవలసినవి

- నీరు, పళ్ళరసాలు, కొబ్బరి నీళ్ళు ద్రవపదార్థాలు ఎక్కువగా తీసుకోండి.
- రోజు కనీసం 15 గ్లాసుల నీళ్ళు త్రాగాలి.
- పరిశుభ్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వండి.
- శుభ్రంగా రెండు పూటల స్నానం చేయాలి.
- భోజనం మితంగా చేయాలి.
- లేతవర్ణం, తేలికైన కాటన్ దుస్తులు ధరించాలి.
- ఆరు బయట పడుకున్నా దోమ తెరల వంటివి వాడుకోవాలి.
- ఎండవేళ ఇంటి వద్దనే ఉండండి. బయటికి వెళ్ళవలసి వస్తే గొడుగు, టోపి వంటివి తీసుకుని వెళ్ళండి.

## ప్రథమ చికిత్స

- వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడగల ప్రదేశానికి చేర్చాలి. చల్లని నీటిలో ముంచిన గుడ్డతో శరీరం తుడవాలి. శరీర ఉష్ణోగ్రత సాధారణ స్థాయికి వచ్చే వరకు చేస్తుండాలి. ఫ్యాను గాలి/చల్లని గాలి తగిలేలా ఉంచాలి.
- ఉప్పు కలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజు ద్రావణం లేదా ఓరల్ రీహైడ్రేషన్ ద్రావణము (ఓ.ఆర్.ఎస్.) త్రాగించవచ్చు.
- వడదెబ్బ తగిలి అపస్మారక స్థితిలో ఉన్న రోగికి నీరు త్రాగించకూడదు.
- వీలైనంత తొందరగా దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలి.

జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి | K.B.N. NSS UNITS | జిల్లా కలెక్టర్ & మెజిస్ట్రేట్

---

ఈనాడు
epaper.eenadu.net

### జాగ్రత్తలతో వడదెబ్బ నుంచి ఉపశమనం

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** తేలికపాటి ఆహారం తీసుకోవడం, నీరు ఎక్కువగా తాగడం వంటి చిన్న చిన్న జాగ్రత్తలు తీసుకోవడం వల్ల వడ దెబ్బ బారి నుంచి రక్షణ పొందవచ్చని హోమియో వైద్యులు హెచ్. కిశోర్‌కుమార్ అన్నారు. గురువారం కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పలు పాఠశాలల్లో ఉచిత హోమియో మందుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో వదులుగా ఉన్న దుస్తులు వేసుకోవాలని, కొబ్బరి నీళ్లు, బార్లీ, మజ్జిక తదితర ద్రవ పదార్థాలు తీసుకుంటే మేలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శాంతిబాబు, పవన్ కుమార్, ఎన్.సాంబశివరావు పాల్గొన్నారు.

Date : 28/03/2025 EditionName : ANDHRA PRADESH( AMARAVATI NTR ) PageNo : 06

---

సాక్షి

### వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి



వన్‌టౌన్(విజయవాడపశ్చిమ): తేలికపాటి ఆహారం తీసుకోవడం, నీరు ఎక్కువగా తాగడం వంటి చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వడదెబ్బ బారిన పడకుండా ఉండవచ్చని హోమియో వైద్యుడు సీహెచ్ కిశోర్ కుమార్ అన్నారు. కేబీఎన్ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యాన గురువారం విజయవాడ నగర పరిధిలోని వివిధ పాఠశాల్లో వడదెబ్బ నివారణ పట్ల అవగాహన, ఉచిత హోమియో మందు పంపిణీ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర్‌కుమార్ మాట్లాడుతూ.. వదులుగా ఉండే దుస్తులు వేసుకోవాలని, కొబ్బరినీరు, బార్లీ, మజ్జిగ వంటి చలవ చేసే ద్రవాలు తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు హోమియో మందు పంపిణీ చేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, డి.పవన్ కుమార్, జి.సీతారత్నం, పి.గౌతమి, ఎన్.సాంబశివరావు, స్టూడెంట్ వలంటీర్లు పాల్గొన్నారు.

, Vijayawada(Vijayawada West) | Page : 3
Source : https://epaper.sakshi.com/

---

### జాగ్రత్తలతో వడదెబ్బ నివారణ

#### ప్రముఖ హెూమియో వైద్యులు కిషోర్ కుమార్



**విజయవాడ పశ్చిమ, మార్చి 27, (ఆంధ్రపత్రిక):** తేలికపాటి ఆహా రం తీసుకోవడం, నీరు ఎక్కువగా తాగడం వంటి చిన్నచిన్న జాగ్రత్త లు తీసుకోవడం ద్వారా వడదెబ్బ బారిన పడకుండా ఉండవచ్చని హెూమియో వైద్యులు సిహెచ్. కిశోర్ కుమార్ అన్నారు. కెబిఎన్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యాన గురువారం విజయవాడ నగర పరిధిలోని చిట్టినగర్, రాజరాజేశ్వరీపేట, భవానీ పురం, కొత్తపేట ప్రాంతాల్లోని పాఠశాలల్లో వడదెబ్బ నివారణ పట్ల అవగాహన, ఉచిత హెూమియో మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కిశోర్ కుమార్ మాట్లాడుతూ వదులుగా ఉండే దుస్తులు వేసుకోవాలని, కొబ్బరినీరు, బార్లీ, మజ్జిగ వంటి చలవ చేసే ద్రవాలు తీసుకోవాలని సూచించారు. ఎన్ ఎస్ ఎస్ ఆఫీసర్ ఎం.శాంతిబాబు వడదెబ్బ తగిలినప్పుడు తక్షణమే చేపట్టాల్సిన చర్యలు వివరించారు. మొత్తం 100 మంది విద్యార్థులకు హెూమియోమందు ఉచితంగా పంపిణీ చేసినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులకు హెూమియో మందు పంపిణీ చేసారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, డి.పవన్ కుమార్, జి.సీతారత్నం, పి.గౌతమి, ఎన్.సాంబశివరావు, స్టూడెంట్ వాలంటీర్లు పాల్గొన్నారు.

---

### ముందస్తు జాగ్రత్తలతో ఆరోగ్యం పదిలం..

**విజయవాడ పశ్చిమ, సెల్‌ఐటి న్యూస్:–** తేలికపాటి ఆహారం తీసుకోవడం, నీరు ఎక్కువగా తాగడం వంటి చిన్నచిన్న జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా వడదెబ్బ బారిన పడకుండా ఉండవచ్చని హెూమియో వైద్యులు సిహెచ్ కిశోర్ కుమార్ అన్నారు. కెబిఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. విభాగం అధ్వర్యంలో గురువారం విజయవాడ నగర పరిధిలోని చిట్టినగర్, రాజ రాజేశ్వరీపేట, భవానీపురం, కొత్తపేట ప్రాంతాల్లోని పాఠశాలల్లో వడదెబ్బ నివారణ పట్ల అవగాహన, ఉచిత హెూమియో మందు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కిశోర్ కుమార్ మాట్లాడుతూ, వదులుగా ఉండే దుస్తులు వేసుకోవాలని, కొబ్బరినీరు, బార్లీ, మజ్జిగ వంటి చలవ చేసే ద్రవాలు తీసుకోవాలని సూచించారు. ఎన్.ఎస్.ఎస్. ఆఫీసర్ ఎం.శాంతిబాబు మాట్లాడుతూ, వడదెబ్బ తగిలినప్పుడు తక్షణమే చేపట్టాల్సిన చర్యలను వివరించారు. 100 మంది విద్యార్థులకు హెూమియో మందు ఉచితంగా పంపిణీ చేసినట్లు చెప్పారు. ఎన్ఎస్ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్లు, డి.పవన్ కుమార్, జి.సీతారత్నం, పి.గౌతమి, ఎన్.సాంబశివరావు, స్టూడెంట్ వాలంటీర్లు పాల్గొన్నారు.

